కెరటం (సామాన్యుడి ఆయుధం) న్యూస్

సోమవారం 19, ఆగష్టు 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి

5



# నిన్న సత్కారం... నేడు సరెండర్...





- ఖమ్మం డిఎంహెచ్ వో డా. మాలతీ పై వేటు
- నిర్లక్ష్యం, అవినీతి పై కలెక్టర్ కన్నెర్ర
- ప్రభుత్వానికి సరెండర్ చేస్తూ ఆదేశాలు జారీ

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

అవినీతి, నిర్లక్ష్యం, ఒంటెద్దు పోకడలతో జిల్లా వైద్యారోగ్యశాఖకు మచ్చతెచ్చారన్న అరోపణలతో అవినీతి కంపు కొడుతున్న జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఉన్నాధికారి డా.ఎం మాలతిపై వేటు పడింది. డీఎంహెచ్ ఓ పనితీరుపై ఇప్పటికే అనేక రకాల ఆరోపణలు వస్తుండటంతో వివిధ అంశాలపై జిల్లా అధికారులు జరిపిన విచారణ లో ఆరోపణలు నిజమని తేలడంతో ఖమ్మం డిఎంహెచ్వో మాలతీపై వేటు పడినట్టు తెలుస్తోంది. డీఎంహెచ్ ఓ అక్రమాలపై నిగ్గు తేల్చిన ఉన్నతాధికారులు. ప్రభుత్వానికి సరెండర్ చేసిన ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ ఈ మేరకు శనివారం ఆదేశాలు జారీ చేశారు. ఖమ్మంలో పలు హాస్పిటల్స్ కు అక్రమ అనుమతులు ఆరోపణలు, తీవ్రమైన ఆరోపణలతో సీజ్ చేసిన హాస్పిటళ్లు మిగతా 2లో..

## మాజీ ఎంపీ నామ రాఖీ శుభాకాంక్షలు



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** సోదర, సోదరీమణుల ప్రేమకు ప్రతిరూపంగా రాఖీ నిలుస్తుందని బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు అన్నారు. రాఖీ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రజలకు నామ నాగేశ్వరరావు ఆదివారం శుభాకాంక్షలు తెలిపారు. అన్న చెల్లెళ్ల అనుబంధం గురించి మాటల్లో చెప్పలేమన్నారు. తోబుట్టువుల మధ్య ప్రేమానుబంధాలకు రక్షాబంధన్ ప్రతీకగా నిలుస్తుందన్నారు. అక్కా చెల్లమ్మలందరికి రాఖీ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మహిళల కోసం బతుకమ్మ చీరెలు, ఒంటరి మహిళలకు ఆసరా పింఛన్లు, కేసీఆర్ కిట్టు, కళ్యాణ లక్ష్మీ వంటి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారన్నారు. 17వ లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ల బిల్లు ఆమోదం కోసం పార్లమెంట్‌లోనూ, బయటా బిఆర్ఎస్ ఎంపీలు పోరాడిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

## బోనమెత్తిన డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల

2



# కుల జన గణన నిర్వహించాలి..

- అప్పుడే స్థానిక సంస్థల ఎన్నికల్లోకి వెళ్లాలి: కంచె ఐలయ్య

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** ఖానాపురం హవేలి ఎమ్మెస్ కనెక్షన్ హాల్లో గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ ఖమ్మం జిల్లా అధ్యక్షులు మందారామారావు అధ్యక్షతన కుల జనగణన బీసీల రిజర్వేషన్ పై సదస్సు నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జస్టిస్ చంద్రకుమార్ గారు మాట్లాడుతూ మనం ఎంత మందిమో అంత వాటా సాధించుకునేంతవరకు దళిత బహుజన జాతులు ఉద్యమించాల్సిన అవసరం ఉందని. తద్వారమే మనకు రాజకీయ ఆర్థిక సమానత్వం సిద్ధిస్తుంది




అని అన్నారు. మరొక్క ప్రపంచ మేధావి కంచెయ్య గారు మాట్లాడుతూ తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం కుల జనగణన నిర్వహించాలని ఈ దేశంలో ఉన్న అన్ని కులాల జనాభా లెక్కలు తీయాలని అన్నారు. లేనియెడల మిగతా 2లో..

# ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న గౌడ్ జయంతి

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** బహుజన యుద్ధ వీరుడు సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు ఆదివారం వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ విద్యావేత్త న్యాయ నిపుణులు మహమ్మద్ అసద్, రిటైర్డ్ సీఐ పుల్లూరు నాగయ్య , ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ప్రజాసంఘాల ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ షేక్. నజీమా, వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి లు పాపన్న గౌడ్ చిత్రపటానికి పూల మాలలు వేసి, నివాళు లర్పించారు. అనంతరం లంబాడి హక్కుల పోరాట సమితి ( నంగారా బేరి ) రాష్ట్ర ఉపాధ్యక్షులు బానోతు బద్రు నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు



మాట్లాడుతూ బహుజనుల రాజ్య స్థాపనకు సర్వాయి పాపన్న గౌడ్ కనబరిచిన పోరాట పటిమను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు, వీర నారి మణుల ఆశయ సాధన సమితి నాయకులు జంగిపల్లి రవి, శ్రీనివాస నాయక్, వెంకటనారాయణ, దేవుళ్ళ నాగేశ్వరావు, కోటేష్ నాయక్, తిరుపతి నాయక్, రవీందర్ నాయక్, శంకర్ నాయక్, కిషన్ నాయక్, రమేష్ నాయక్, లక్ష్మణ్, త్రివేణి, భవాని, సంజీవరావు , స్పందన, ప్రకాష్, జాన్ బి, మురళి, నాగరాజు, నరేష్ , గాయకులు నారాయణ, శివ, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# నిన్న సత్కారం... నేడు సరెండర్...

(మొదటిపేజీ తరువాయి..)

కొద్దిరోజుల్లోనే మళ్లీ తెరుచుకోవడం, సంతాన సాఫల్యత పేరుతో అనుమతులు లేకుండా సుమారు ఇరవైకి పైగా హాస్పిటళ్లు ఖమ్మంలో యధేచ్ఛగా నడవడంపైన చర్యలు తీసుకోడంలో డీఎంహెచ్ ఓ నిర్లక్ష్యం వహించడం, అత్యంత కీలకమైన నిధుల వినియోగంలో అక్రమాలు జరిగాయనీ.. తదితర ఆరోపణలతో సరెండర్ చేసినట్టు వైద్య ఆరోగ్య శాఖలో చర్చ జరుగుతోంది. మరో రెండు నెల్లలో రిటైర్ మెంట్ చివరి అంకంలో డీఎంహెచ్ ఓ డా.మాలతి పై వెటు పడటం జిల్లాలో చర్చా నియాంశం అయింది. కాగా ఆగస్టు15 న జరిగిన భారత స్వతంత్ర దినోత్సవ వేడుకలలో జిల్లాలో ఉత్తమ సేవలు అందించినట్టు ప్రశంసాపత్రం అందుకున్న 24 గంటల్లోనే డా.మాలతిని సరెండర్ చెయ్యడం జిల్లాలో చర్చకు దారితీసింది.

# బోనమెత్తిన డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల

**వనం నాగయ్య, కెరటం న్యూస్**

పాల్వంచ మండలం బసవతారక కాలనీ పరిధిలోని సీతానగర్ కాలనీ లోగల ముత్యాలమ్మతల్లి దేవాలయంలో శ్రావణమాసపు బోనాలు కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం తెల్లవారుఝామున నుండే దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు బోనాలు ఎత్తుకొని అమ్మవారికి మొక్కులు చెల్లించారు.



బోనమెత్తిన కొత్వాల

ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజల్లో డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని పూజలు చేశారు. బోనం ఎత్తుకొని కొత్వాల మహిళలతో నడిచారు.
ఈ కార్యక్రమాల్లో చల్లా వెంకన్న, కృష్ణ, కోండం వెంకన్న, రామారావు, గంధం నర్సింహారావు, కందుకూరి రాము, పులి సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, అజిత్, తదితరులు పాల్గొన్నారు.

# కుల జన గణన నిర్వహించాలి..

(మొదటిపేజీ తరువాయి..)

మరో బహుజన ఉద్యమాన్ని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఎదుర్కొంటుందని చెప్పారు. బహుజన లెఫ్ట్ ఫ్రంట్ రాష్ట్ర చైర్మన్ నల్ల సూర్య ప్రకాష్ గారు మాట్లాడుతూ బహుజన రాజ్యంలోనే బహుజన బ్రతుకులు మారుతాయని బహుజన రాజ్యం కోసం ఈ రాష్ట్ర ప్రజలు నడుంబిగించాల్సిన అవసరం ఉందని అన్నారు. సామాజిక విశ్లేషకులు సాధు మాలాద్రి గారు కమ్యూనిస్టులు దళిత బహుజన జాతుల స్థితిగతుల పైన అధ్యయనం చేయాలని బహుజన రాజ్యం అంటే అది శాస్త్రీయతమైనదని అన్నారు. ఎం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి లాల్ నీల్ ఐక్యత ఈ రాష్ట్రంలో కొనసాగాలని ఈ రాష్ట్రంలో పేద ప్రజలకు విముక్తి జరగాలి అంటే అభ్యుదయవాదులు బహుజన వాదులు ఐక్య ఉద్యమాలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి పర్వతాలు గారు, సుంకర శీను గారు, పోడకండి రాంబాబు, తదిరులు పాల్గొన్నారు.

# అమ్మ దయ ఉంటే అంతా శుభమే జరుగుతుంది

- డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

అమ్మ దయ ఉంటే అంతా శుభమే జరుగుతుందని డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలోని లక్ష్మీదేవిపల్లి మండలం పరిధిలోని బంగ్లోస్ ఏరియా లోని పోచమ్మతల్లి దేవాల యంలో ఆదివారం శ్రావణమాసపు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయం ధర్మకర్త పల్లా రాజనర్సు ఆధ్వర్యంలో శ్రావణ మాస బోనాల జాతర ఊరేగింపు నిర్వహించారు. ఊరేగింపు లేపాక్షి హోటల్ నుండి మొదలై లక్ష్మీదేవిపల్లి అమ్మవారి దేవాలయం వరకు సాగింది. వివిధ రకాల వేషధారణల తో ఊరేగింపులో పాల్గొన్నారు. మహిళలు బోనాలతో పూజలు చేసారు. ఈ ఊరేగింపులో కొత్వాల పాల్గొన్నారు. దేవాలయంలో ప్రత్యేక పూజల్లో కొత్వాల పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ అమ్మవారిని ఎంతో నిష్ఠతో కొలిస్తే లోకానికి అంతా మేలు జరుగుతుందన్నారు. అమ్మకు సేవచేసే భాగ్యం, అదృష్టం పూర్వజన్మ సుకృతమని కొత్వాల అన్నారు. కార్యక్రమాల్లో పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, కందుకూరి రాము, పులి సత్యనారాయణ, పైడిపల్లి మహేష్, కాపర్తి వెంకటాచారి, చిన్న పండు, అజితేల్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే హరీష్ రావు కార్యాలయంపై దాడి హేయమైన చర్య

**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం:** సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ కార్యకర్తలపై కాంగ్రెస్ పార్టీ గుండాల చేసిన దాడి సిగ్గుమాలిన పని అని బిఆర్ఎస్ దుమ్ముగూడెం మండల సోషల్



మీడియా అధ్యక్షులు దామెర్ల శ్రీనివాసరావు తీవ్రంగా ఖండించారు ఈ గటనకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి అని డిమాండ్ చేశారు ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల పక్షాన మాట్లాడితే దాడులు చేస్తారా, రైతు రుణ మాఫీపై హరీష్ రావు చేసిన సవాల్ ను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం స్వీకరించాలన్నారు. దాడులతో హరీశ్రావు లాంటి వారిని బయపెట్టాలి అనుకోవటం వారి అవివేకానికి నిదర్శనం అని తెలంగాణా ఉద్యమంలోనే సమైక్యవాదుల కుట్రలకు తలొగ్గలేదని ఇప్పుడు ఈ ఉడత ఊపులకు బెదిరే నాయకుడు కాదని ఆయన నిత్యం ప్రజల్లోఉండే ప్రజా సేవకుడని అన్నారు ఆయనను ప్రజలకు దూరం చేయలేరని ప్రజల కోసం పోరాటం చేసే నాయకుడైన హరీష్ రావుపై ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని తప్పించుకోవడానికి ప్రయత్నిస్తుందని ఆరోపించారు.

## సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో గోడ పత్రికలు ఆవిష్కరణ



**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం :** కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపందా పార్టీ ఆధ్వర్యంలో ముద్రించిన గోడపత్రికలను ఆ పార్టీ దుమ్ముగూడెం మండల కమిటీ ఆధ్వర్యంలో నారాయణరావుపేట గ్రామంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపందా పార్టీ రాష్ట్ర నాయకులు కే రంగయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సాయన్న పి డి ఎస్ యు డివిజన్ నాయకులు మునిగెల శివప్రసాద్ కొమరం బాబు వెంకట్ రాజు కారం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రేపు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఈ నెల 20న మంగళవారం పర్యటించనున్నారు. ఈ మేరకు క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా తొలుత పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తారన్నారు. అనంతరం ఉదయం 11.30 గంటలకు ములకలపల్లి మండలం మంగపేట గ్రామంలో పబ్లిక్ హెల్త్ సెంటర్ ను, అశ్వారావుపేట మండలంలోని నారాయణపురం, వినాయకపురం గ్రామాల్లో నూతనంగా నిర్మించిన పంచాయతీ కార్యాలయ భవనాలను ప్రారంభిస్తారని తెలిపారు. మధ్యాహ్నం మూడు గంటల నుంచి అశ్వారావుపేట నియోజకవర్గ అభివృద్ధి కార్యకలాపాలపై జిల్లా, నియోజకవర్గ, మండలస్థాయి అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహిస్తారని దయాకర్ రెడ్డి తెలిపారు.

## పాము కాటుతో ఆదివాసి గిరిజన యువకుడు మృతి..



**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్మగూడెం:** పొలం పనులు చేస్తుండగా పాము కాటుకి గురై ఆదివాసి గిరిజన యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలో ఆదివారం చోటుచేసుకుంది స్థానిక గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని నడికుడి గ్రామానికి చెందిన మడకం కామరాజు(26) అనే ఆదివాసి గిరిజన యువకుడు ఆదివారం ఉదయం నడికుడి గ్రామ చివర్లోనే ఉన్న పోడు పొలం లో పత్తి పంటకు గడ్డి మందు పిచికారి చేస్తుండగా ప్రమాదవశాత్తు అదే సమయంలో పాము కాటు వేసింది. దీంతో సహచర కూలీలు గమనించి వెంటనే కామరాజును ఆసుపత్రికి తరలించే క్రమంలో పోడు పొలం దగ్గర రోడ్డు మార్గం లేకపోవడంతో 2 కి.మీ వరకు భుజం మీద ఎత్తుకొని గ్రామానికి అనంతరం ఆటో సహాయంతో ములకపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి చికిత్స అందించే ప్రయత్నం చేస్తుండగానే అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. పాముకాటు గురైన కామరాజుని హాస్పిటల్ తరలించే క్రమంలో అధిక సమయం పట్టడంతో మృతి చెందాడని సకాలంలో వైద్యం అంది ఉంటే యువకుడు బతికి సజీవంగా ఉండేవాడిని నడికుడి గ్రామస్తులు తెలిపారు. గ్రామంలోని అందరితో సరదాగా పలకరిస్తూ ఎంతో కలివిడిగా ఉండే కామరాజు మృతి చెందడంతో కామరాజు కుటుంబంలో ఆ గ్రామంలో విషాదఛాయాలు%ం% అలుముకున్నాయి. ఎదిగిన కొడుకు పాము కాటు రూపంలో తిరిగిరాని లోకానికి వెళ్లేడని కుటుంబీకులు శోకసముద్రంలోకి వెళ్లారు

## ట్రైనీ డాక్టర్‌పై జరిగిన అత్యాచారం హత్యను ఖండిస్తున్నా

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఖమ్మం డిస్ట్రిక్ బార్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లాలోని ప్రెస్ క్లబ్లో వారు ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నేరెళ్ల శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ, కలకత్తాలో ట్రైనీ డాక్టర్ పై జరిగిన అత్యాచార హత్యను తాము ఖండిస్తున్నామని ప్రస్తుతం డాక్టర్లు చేస్తున్న విధుల బహిష్కరణ ర్యాలీని తాము పూర్తి మద్దతు తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ విషయంలో డాక్టర్స్ ఏ నిర్ణయం తీసుకున్న తామంతా వారికి సపోర్ట్ గా ఉంటూ వాళ్లతో కలిసి పని చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కేసును తప్పుదోవ పట్టించే విధంగా అక్కడే కొందరు వ్యక్తులు ప్రయత్నించారని అయితే హైకోర్టు




ఈ విషయమై సంబంధిత అధికారులకు చివాట్లు పెట్టి సిబిఐకి కేసును అప్పగించింది అని ఈ విషయంలో అక్కడి సీఎం మమతా బెనర్జీ గవర్నమెంట్ ఫెయిల్ అయిందని, మమత బెనర్జీ రాజీనామా చేసి తన నిజాయితీని నిరూపించుకోవాల్సిన ఆవశ్యకత ఉందని పత్రిక ముఖంగా ఆయన తెలియజేశారు. అసలైన నిందితులను తప్పించడానికి కొందరు అధికారులు ప్రయ త్నిస్తున్నారని తెలిపారు. తాము ర్యాలీని నిర్వహించబోతున్నట్లుగా పేర్కొన్నారు. త్వరలో తమ బృందం కలకత్తా వెళ్లి ఆమె తల్లిదండ్రులను కలిసి పరామర్శించి, ఈ సంఘటనకు సంబంధించిన మరిన్ని వివరాలు తెలుసుకోవడానికి తమ బృందం కలకత్తా వెళ్లబోతున్నట్లుగా వెళ్లేముందు ప్రెస్ కు తెలుపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుగ్గాల వెంకటేశ్వర గుప్తా న్యాయవాదా పరిషద్ ఖమ్మం, డిస్ట్రిక్ట్ సెక్రటరీ తాళ్లూరి దిలీప్ చౌదరి , సహస్ర వెల్ఫేర్ సొసైటీ ప్రెసిడెంట్, పసుపులేటి శ్రీనివాస్ , మాజీ పబ్లిక్ ప్రాసెక్యూటర్, రుద్రాక్ష దుర్గారని , విస్తరణ హిందూ పరిషద్ ఉమెన వింగ్ ప్రెసిడెంట్ పాల్గొన్నారు.

## ఆదివాసి మహిళలపై దాడి చేయించిన రామాలయ ఈవో పై ఎస్టి అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

- **ఆదివాసి సంక్షేమ పరిషత్ డివిజన్ కమిటీ డిమాండ్**

**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం:** భద్రాచలం పురుషోత్తపట్నం పరిధిలో గుడిసెలు వేసుకొని నివసిస్తున్న ఆదివాసీ మహిళలపై దాడిని ఖండించిన ఆదివాసి సంక్షేమ పరిషత్ డివిజన కమిటీ ఈ దాడిని చేయించిన చేయించిన భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయ ఈవో పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేసింది ఈ మేరకు ఆదివారం ఆ ప్రాంతాన్ని ఆదివాసి నాయకులు సందర్శించి బాధిత మహిళల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆదివాసి నాయకులు మాట్లాడుతూ రామాలయ భూమిని ఆదివాసీలు ఆక్రమించి ఉంటే దేవాలయ శాఖ సిబ్బందితో అధికారికంగా చర్యలు తీసుకోవాలని కాని ఇలా ఇష్టానుసారంగా కొందరు గిరిజనేతరులైన ఆటో డ్రైవర్ లైన



ప్రైవేట్ వ్యక్తులతో ఆదివాసి మహిళలపై దాడి చేయించడం దుర్మార్గమని వండిపడ్డారు ఈవో కి ఆదివాసులు నివసించే ప్రదేశం మాత్రమే రామాలయానికి సంబంధించిన భూమి అక్రమానికి గురైనట్లు కనిపిస్తున్నదా? అదే రామాలయం భూమిలో గిరిజనేతరులు కబ్జా చేసుకుని ఆ భూమిని కొంత అమ్ముకొని ఇంకొంత భూమిలో భారీ వ్యాపార దుకాణాలు లాడ్జిలు నిర్మించి వందల కోట్ల రూపాయలు లాభాలు అర్జిస్తుంటే అవి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఆలయ ఈవో కి నిజంగా దేవాలయ భూములు రక్షించాలని ఉంటే ఏజెన్సీలో నివసించడానికి అర్హులు కానీ రామాలయ భూములను కబ్జాలు చేసిన గిరిజన యాత్రలపై తమ ప్రతాపం చూపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ భద్రాచలం డివిజన్ కన్వీనర్ రేసు ఆదినారాయణమూర్తి డివిజన్ అధ్యక్షుడు సోంది మల్లుదొర ఉపాధ్యక్షుడు రేసు తిరుపతిరావు కార్యదర్శి శ్యామల గోవిందరాజు కోరస రామ చంద్రయ్య రంగమ్మ రజిని పునేశ్వరరావు ఆదివాసి మహిళలు పాల్గొన్నారు.

## విలేకరి నానమ్మ దశదిన కర్మలకు హాజరై నివాళులర్పించిన విలేకరులు పలు రాజకీయ పార్టీల నాయకులు...



**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి :** టి యు డబ్ల్యు జె (ఐజేయు) మండల ఉపాధ్యక్షులు తెలుగు ప్రభ విలేకరి దువ్వ సతీష్ నానమ్మ కీర్తిశేషులు దువ్వ భూషమ్మ దశ దిన కర్మలు గార్ల మండల కేంద్రంలోని తాసిల్దార్ బజార్ లో ఆదివారం నిర్వహించారు ఈ కార్యక్రమం లో పాల్గొన్ని కీర్తిశేషులు దువ్వ,భూషమ్మ(90) చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న గార్ల టి యు డబ్ల్యు జె (ఐజేయు) మండల గౌరవ సలహాదారులు కందునూరి ఈశ్వర లింగం, గిరిజన సంఘం నాయకులు భూక్య హరి నాయక్,బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు పానుగంటి రాధాకృష్ణ, సంగిశెట్టి ప్రభాకర్, ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ పత్రికల రిపోర్టర్లు రాజకీయ పార్టీల ప్రముఖులు పాల్గొన్నారు...

# మహిళా డాక్టర్లు, సిబ్బందికి భద్రత కల్పించాలి

- సిపిఎం ఆధ్వర్యంలో నిరసన, దిష్టిబొమ్మ దగ్ధం




**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ :** కోల్‌కతా నగరంలో ఆర్.జి.కార్ కాలేజీ ట్రైనీ డాక్టర్‌పై సభ్య సమాజం తలదించుకొనే విధంగా అత్యాచారం, అతి దారుణంగా హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు యర్రా శ్రీకాంత్ డిమాండ్ చేశారు. ఆదివారం ఖమ్మంలోని సిపిఎం కార్యాలయం సుందరయ్య భవనం నుండి నిరసన ర్యాలీ జరిగింది. ర్యాలీ అనంతరం నిర్మల్ హృదయ్ హైస్కూల్ సెంటర్‌లో దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా యర్రా శ్రీకాంత్ మాట్లాడుతూ ఈ కేసును ఆత్మహత్యగా చిత్రీకరించి ఘటనకు పాల్పడిన నిందితులను కాపాడటానికి ఆనవాళ్ళు లేకుండా చేయడానికి పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. ఆ కాలేజీ ప్రిన్సిపాల్‌ను అరెస్టు చేయకుండా సాక్ష్యాలను రూపూమాపేందుకు పూనుకుంటుందని అన్నారు. న్యాయం కోసం ఆందోళన చేస్తున్న వారిపైన ఆసుపత్రిపై టి.ఎం.సి. గూండాలు దాడులకు పాల్పడుతున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ప్రవర్తిస్తుందని పేర్కొన్నారు. ఈ కేసుతో సంబంధం వున్న నిందితులను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. నేషనల్ మెడికల్ కమీషన్ ఇష్టానుసారంగా ప్రైవేటు మెడికల్ కాలేజీలకు అనుమతులు ఇస్తూ భద్రతను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా అన్ని మెడికల్ కాలేజీలు, హాస్పిటల్స్‌లో మహిళా డాక్టర్లు, నర్సులు, యితర మహిళా సిబ్బందికి భద్రత కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు ఎం.సుబ్బారావు, జిల్లా కమిటి సభ్యులు యర్రా శ్రీనివాసరావు, మెరుగు సత్యనారాయణ, బండారు రమేష్, నాయకులు ప్రతాపనేని వెంకటేశ్వర్లు, నాదెండ్ల శ్రీనివాస్, శివన్నారాయణ, వల్లూరుపల్లి లక్ష్మినారాయణ, వెంకన్నబాబు, రమేష్, పుల్లారావు, వెంకటాచారి, కృష్ణమూర్తి, రాధాకృష్ణ, వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## వాడబలిజలు బలోపేతం కావాలి



**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం:** వాడబలిజలు తమ సమస్యల కోసం పోరాటాల నిర్వహించేందుకు బలోపేతం కావాలని తెలంగాణ వాడబలిజ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దామోదర్ పిలుపునిచ్చారు ఆదివారం మండలంలోని గంగోలు గ్రామంలో జరిగిన వాడబలిజ మండల కమిటీ ఎన్నిక సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సమావేశంలో వాడబలిజ మండలం అధ్యక్షుడిగా ఎంబడి అర్జున్ రావు ఉపాధ్యక్షులుగా వాదం కృష్ణతో పాటు కమిటీని ఎన్నుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాడబలిజలు ప్రతి ఒక్కరు మత్స్యకార సొసైటీలో లైసెన్సులు పొందాలని సూచించారు. ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి పథకాన్ని అందిపుచ్చుకునేలా ముందుండాలని సూచించారు. తమ సమస్యల పరిష్కారం కోసం అందరూ ఏకతాటిపై ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోస్ కార్యదర్శి గగూరి బాలకృష్ణ గౌరవ నరసింహారావు గౌరవ సాంబశివరావు టేకుల కుమార్ ఎంబడి రమేష్ బద్ధి మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు

# రక్షక భటులకు త్రివేణి రక్షాబంధనం





**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్:** ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్ లోని రక్షకభట్లకు రాఖీలు కట్టి రక్షాబంధన శుభాకాంక్షలు తెలిపారు. ఎండనక వాననక పగలు రాత్రి తేడా లేక నిత్యం సమాజాన్ని అసాంఘిక శక్తుల వారి నుండి రక్షించే బాధ్యతలను నిర్వహిస్తున్న రక్షకభటులకు రాఖీలను కట్టి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నిత్యం మనందరినీ కంటికి రెప్పలా కాపాడుతున్న రక్షకబటులను గౌరవించుకోవడం మన కర్తవమని అన్నారు. రాఖీ పండుగ సందర్భం గా మనమందరం మన మన అక్క చెల్లెలు అన్నదమ్ములతో కలిసి ఆనందంగా ఉంటున్న సమయంలో వారి ఆనందాన్ని విధి నిర్వహణ లోనే వెతుక్కుంటున్న పోలీస్ సోదరులు ఎంతో ఉన్నతమైన వారని పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి అన్నారు. ఈ సందర్భంగా టూటౌన్ పోలీస్ స్టేషన్ లోని సీఐ గోపాలకృష్ణ గారికి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ రక్షాబంధన కార్యక్రమ ం పట్ల సీఐ మరియు ఇతర పోలీసు సిబ్బంది ఆనందాన్ని వ్యక్తం చేస్తూ తమకు రాఖీలు కట్టిన విద్యార్థులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశా ల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా శ్రీదేవి క్యాంపస్ ఇన్చార్జి చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గ్యాస్ సిలిండర్ లీకై పూరిల్లు దగ్ధం




**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం:**
గ్యాస్ సిలిండర్ లీకై పూరిల్లు దగ్ధమైన సంఘటన ఆదివారం రాత్రి దుమ్ముగూడెం మండల పరిధి ఎర్ర బోరు గ్రామంలో జరిగింది ఎర్రబోరు గ్రామానికి చెందిన ఆదివాసి మహిళ శ మొర్రం లక్ష్మి ఇంట్లో వంట చేస్తూ ఉండగా వంట గ్యాస్ సిలిండర్ నుండి గ్యాస్ లీకై మంటలు వ్యాపించాయి క్షణాల్లోని మంటలు పూరిల్లుకి అంటుకొని ఇల్లు ఇంట్లో సామాన్లు పూర్తిగా కాలిపోయాయి కుటుంబీకులు బయటకు పరుగులు తీయడంతో. ఎటువంటి ప్రాణ నష్టము జరగలేదు. ఆస్తి నష్టం వివరాలు తెలియాల్సి ఉంది

## గార్లలో ప్రశాంతంగా పద్మశాలి సంఘం ఎన్నికలు..



**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్ష అభ్యర్థి ఎన్నికల సందర్భంగా గార్ల మండల కేంద్రంలో వర్తక సంఘం భవనంలో ఆదివారం ఏర్పాటుచేసిన గార్ల, డోర్నకల్ మండలాలకు సంబంధించిన ఎన్నికల కేంద్రంలో గార్ల డోర్నకల్ మండలాలకు సంబంధించిన పద్మ శాలీలు 77 శాతం తమ ఓటు హక్కును వినియోగించు కోవడంతో రాష్ట్ర అభ్యర్థుల ఎన్నికలు ప్రశాంతంగా ముగిసినవి. ఎన్నికల ప్రశాంతంగా నిర్వహించుటకు సహకరించిన గార్ల డోర్నకల్ మండలాల పద్మ శాలి కుల బాంధవులకు ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్య దర్శి, గార్ల మండల అధ్యక్షులు అలవాల రామకృష్ణ, డోర్నకల్ మండల కార్య దర్శి కోదాటి రామారావు కృతజ్ఞత లు తెలిపారు. ఈఎన్నికల కార్యక్రమంలో గార్ల, మండల ఎన్నికల అధికారి బేతి వెంకటేశ్వర్లు (విశ్రాంత ప్రధానోపాధ్యాయులు), మాచర్ల సుందర్ కుమార్, వీరబత్తిని శ్రీనివాసరావు, చెన్నా నరేష్, మాద శ్రీకాంత్, అలవాల పవన్ సోమంత్, పొడుగు సంపత్ కుమార్, సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అలవాల రామకృష్ణ, డోర్నకల్ మండల కార్య దర్శి కోదాటి రామారావు, కోశాధికారి మాద శ్రీనివాస రావు, కోట ఉత్తరయ, దార్న ముత్తయ్య, చిలక శ్రీనివాస్, గుండేటి వీరభద్రం, సంగిశెట్టి రమేష్ అలవాల నవీన్ సాయి, జిల్లా కమిటి సభ్యులు మాదా ఏకాంబరం, ఆకునూరి సురేష్, మండల నాయకులు, తదితరులున్నారు...

## సేవాలాల్ సేన గార్ల మండల అధ్యక్షుడిగా గుగులోత్ సాయికుమార్ ఏకగ్రీవ ఎన్నిక...



కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి: ఆదివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో సేవాలాల్ సేన వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు భూక్య సంజీవ్ నాయక్ అధ్యక్షత సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో గార్ల మండల సేవాలాల్ సేన అధ్యక్షులుగా ఏకగ్రీవంగా గుగులోతు సాయికుమార్ ను మరియు ఉపాధ్యక్షులు బానోతు శ్రీను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడిగా ఎన్నికైన గూగులోత్ సాయికుమార్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి అవకాశం కల్పించిన మండల కమిటీకి మరియు మండల ప్రజానీకానికి నమస్కారాలు తెలియజేస్తూ ఈ సంతసేవలాల్ ఆశయ సాధనకై పోరాటాలనికై సిద్ధంగా ఉంటామని తెలిపారు..

## బోడేపూడి వైద్య శిబిరం విజయవంతం



వైరా, కెరటం న్యూస్ ప్రతినిధి: బోడేపూడి కళానిలయం ఆధ్వర్యంలో ప్రతి నెల మూడవ ఆదివారం జరిగే వైద్య శిబిరం విజయవంతం గా నిర్వహించారు. ప్రముఖ వైద్యులు చీకటి భారవి, పిల్లలు మర్రి సుబ్బారావు వైద్య సేవలు అందించారు. 110 నెలల క్రితం ప్రారంభమైన బోడేపూడి వైద్య శిబిరం డాక్టర్లు బృందం క్రమం తప్పకుండా హాజరు కావడం వల్ల విజయవంతం గా ముందుకు సాగుతోంది అని సంస్థ కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. వేలాది మంది కి వైద్య సేవలు అందించడం జరుగుతుంది అని భవిష్యత్తులో ప్రజలకు మరిన్ని వైద్య సేవలు అందించడం జరుగుతుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో సుంకర సుధాకర్ తోట నాగేశ్వరరావు మాజీ ఎంపిపి బొంతు సమత, యనమద్ది రామకృష్ణ, గుడిమెట్ల రజిత, గుడిమెట్ల మోహన్ రావు, పాసంగులపాటి చలపతిరావు, కంభంపాటి సత్యనారాయణ మల్లెంపాటి ప్రసాద్, మందడపు నాగేశ్వరరావు అనుమోలు రామారావు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి



వనం నాగయ్య, కెరటం న్యూస్: బహుజనులకు రాజ్యాధికారం కోసం మొగలు రాజులను చీల్చి చెండాడి వాళ్ల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేసి గోల్కొండ కోటను ఏలిన యుద్ధ వీరుడు 12 మంది సైన్యంతో ఏర్పాటైన తన ప్రస్థానం అంచలంచలుగా 12 వేల మంది సైన్యాన్ని తయారు చేసిన గొప్ప వీరుడు మహనీయుడు బహుజన బిడ్డ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా ఖమ్మం నగర బీఆర్ఎస్ పార్టీ అధ్వర్యంలో ఖమ్మం లకారం ట్యాంక్ బండ్ వద్ద వున్న పాపన్న గౌడ్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఆ మహానుభావుడిని స్మరించుకున్నారు. ఖమ్మం నగర బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీబీ చెర్మన్ కూరాకుల నాగభూషణం, గుండాల కృష్ణ, మాజీ సుడా చెర్మన్ బచ్చు విజయ్ కుమార్, బిచ్చాల తిరుమలరావు , అమరాగాని వెంకన్న,డోకుపర్తి సుబ్బారావు, మేకల సుగుణారావు, షకీనా, నిరోష, గౌతంబాబా, పొదిల నాగరాజు, ఉస్మాన్, దానయ్య, ముందటి కృష్ణారావు , కోటి పాల్గొన్నారు.



జయంతి వేడుకలలో భాగంగా పాపన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కేకును కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో నివశిస్తున్న గౌడ కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చి తక్షణమే ఎస్టీ కుల ధృవీకరణ పత్రాలు అందించాలని, సర్దార్ సర్వాయి పాపన్న జయంతి రోజున ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం జిల్లా

### గార్లలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు...

కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి : గౌడ జాతి ముద్దుబిడ్డ సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను ఆదివారం గార్ల మండల గౌడ సంఘం అధ్యక్షులు తోడేటి శ్రీనివాస్ గౌడ్ సమ్మయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక నెహ్రూ సెంటర్ లో గార్ల మండల గౌడ సంఘం నాయకులు సర్దార్ సర్వాయి పాపన్న నాయకులు తాళ్ళపల్లి కృష్ణ గౌడ్, మండల సంఘం నాయకులు మండ రవిగౌడ్, తోడేటి విజయరాముడు గౌడ్, సత్యనారాయణ గౌడ్, కోల కుమార్ గౌడ్, వెంకటరాజ్యం గౌడ్, ఉమేష్ గౌడ్, వెమకట్ గౌడ్, కత్తి వెంకన్న గౌడ్, తోడేటి రవి గౌడ్, గనెబోయిన కుమారస్వామి గౌడ్, ఇల్లందు ఏఎంసి మాజీ చైర్మన్ భూక్య నాగేశ్వరరావు, లెనిన్ , కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ నాయకులు షేక్ యాకూబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## కలకత్తాలో డ్యూటీలో ఉన్న వైద్యురాలు మౌమిత దేబనాథ్ పై హత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి..

### పిడిఎస్ యు మండల కార్యదర్శి ఎం. మహేష్..

కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి

పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో కోల్ కత్తాలో వైద్య విద్యార్థిని మౌమిత దేబనాథ్ డ్యూటీలో ఉన్న సమయంలో కొంతమంది అగంతకులు సామూహిక హత్యాచారానికి పాల్పడి హత్య చేసిన నిందితులను తక్షణమే కఠినంగా శిక్షి ంచాలని పిడియస్ యు ఆధ్వర్యంలో గార్ల మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల ముందు కొవ్వొత్తులతో నివాళులు ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా పిడియస్ యు గార్ల మండల కార్యదర్శి మునగాల మహేష్ కుమార్ మాట్లాడుతూ రోజురోజుకి మహిళలపై కామాంధుల అరాచకాలు పెరిగిపోతున్నా



యని 78 సంవత్సరాల ఈ స్వతంత్ర భారతదేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. దిశా, నిర్భయ, ఫోక్సో ఇలా ఎన్ని చట్టాలు వచ్చినప్పటికీ ఎటువంటి రక్షణ లేదని చట్టాలన్నీ డబ్బున్న వారి చేతుల్లో చుట్టాలుగా మారుతున్నాయని తెలిపారు. తల్లి జన్మనిస్తే డాక్టర్లు పున:ర్జన్మనిస్తున్నారని అటువంటి డాక్టర్ పై లైంగిక వేధింపులు జరపడం చాలా బాధాకరమైన విషయమని ఆగస్టు 9వ తేదీన వైద్య విద్యార్థి మౌమిత దేబనాథ్ పై అత్యాచారం జరిగిన ఇంతవరకు ఎందుకు మిగతా నిందితులను పట్టుకోలేదని అక్కడి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు ఈ మధ్యకాలంలోనే చాలా రాష్ట్రాలలో మరి మన తెలంగాణ రాష్ట్రంలో కూడా హత్యాచారాలకు పాల్పడుతున్న కొందరు పెద్ద పెద్ద నాయకుల అండదండలతో బయటకు వస్తున్నారు కానీ వాళ్ల చేతులలో బలైపోతున్న విద్యార్థులకు మహిళలకు మాత్రం న్యాయం జరగకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు విద్యార్థులపై మహిళలపై అత్యాచారానికి పాల్పడిన వారు ఎంత పెద్ద వారైనా కఠిన చర్యలు తీసుకోవాలని అలాగే వైద్య విద్యార్థిని కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు సంజన, శృతి, మేఘన, ప్రసన్న, మాళవిక ,స్వాతి ,సంధ్య, ప్రతిభ, తదితరులు పాల్గొన్నారు..